క్లుప్తంగా

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



సీతారామపురం : బసినేనిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దాతలు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. దాతలు సంకతాల మౌలయ్య, నేలటూరు శివప్రసాద్‌రెడ్డి, ముత్తంశెట్టి రమణయ్య ఉపాధ్యాయుల చేతుల మీదుగా నలుగురు విద్యార్థులకు రూ.1,116 చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.

వాటర్ కూలర్ వితరణ



ఆత్మకూరురూరల్: స్థానిక ఆర్టీసీ డిపోకు లయన్స్ క్లబ్ వాటర్‌కూలర్‌ను శుక్రవారం వితరణ చేసింది. ప్రయాణికుల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వాటర్‌కూలర్‌ను డిపో మేనేజరు శివకేశ్‌యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు. లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సోమిశెట్టి కిరణ్‌కుమార్, బచ్చు సుధాకర్, కోశాధికారి పెసల హజరత్తయ్య, అసిస్టెంట్ డిపో మేనేజర్ రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నా జయప్రదానికి పిలుపు



కలిగిరి: డీఎస్సీ–2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఈ నెల 25న విజయవాడలోని అలంకార్ సెంటర్ ధర్నా చౌక్ వద్ద చేపడుతున్న మహాధర్నాను జయప్రదం చేయాలని డీఎస్సీ–2003 ఫోరం సభ్యులు కోరారు. శుక్రవారం వారు కలిగిరి ఉన్నత పాఠశాలలో మహాధర్నాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు సీహెచ్ సురేష్, వేణు, రమేష్, రాజేష్, ప్రభాకర్, మల్లికార్జున్, వెంకటరెడ్డి, హరికృష్ణ, పుల్లయ్య, మస్తానయ్య, శ్రీనివాసులు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల దాతృత్వం



వింజమూరు(ఉదయగిరి): వింజమూరు మండలం గుండెమడకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అసెంబ్లీ పోడియంతో పాటు పదోతరగతి విద్యార్థుల కోసం 35 స్టడీచైర్లను 2000–01 బ్యాచ్ పదోతరగతి పూర్వవిద్యార్థులు శుక్రవారం వితరణ చేశారు. పూర్వ విద్యార్థులు వీరనారాయణాచారి, ధనియాల వెంకటేశ్వర్లు, నాయబ్‌రసూల్, రజియా పాల్గొన్నారు.

వాటర్ ఫిల్టర్ వితరణ



కలిగిరి: స్థానిక మెయిన్ ప్రాథమిక పాఠశాలకు పాలూరు మాలకొండారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వైఎస్సార్‌సీపీ నాయకుడు, ఉపసర్పంచ్ పాలూరు కొండారెడ్డి శుక్రవారం వాటర్ ఫిల్టర్‌ను వితరణ చేశారు. తన తండ్రి పాలూరు మాలకొండారెడ్డి జ్ఞాపకార్థంగా వాటర్ ఫిల్టర్‌ను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శేషగిరిరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ సమస్యపై పరిశీలన

ఆత్మకూరురూరల్: మండలంలోని రామస్వామిపల్లి నుంచి వింజమూరు మండలం నల్లగొండ్ల వరకు చేపడుతున్న రోడ్డు పనులు ఓ కుటుంబానికి చెందిన రైతులు అడ్డగించడంతో గండ్లవేడు–వెన్నవాడ మధ్యన సుమారు 200 మీటర్ల మేర నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తహసీల్దార్ పద్మజాకుమారి రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులతో కలిసి రోడ్డు నిర్మాణానికి అడ్డంకిగా మారిన స్థలాన్ని శుక్రవారం పరిశీలించారు. రోడ్డు పనులను అడ్డుకున్న వెన్నవాడ రైతులతో ముఖాముఖి మాట్లాడారు.తహసీల్దార్ కార్యాలయానికి భూరికార్డులతో వచ్చి వాదనలను లిఖితపూర్వకంగా తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వానికి సమగ్ర నివేదికను సమర్పించి తుది చర్యలు తీసుకుంటామన్నారు. ఆమె వెంట ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి పీఆర్ డీఈ సుధాకర్ రెడ్డి, ఏఈ ప్రసాద్‌రావు, కాంట్రాక్టర్ నాగమోహన్‌రెడ్డి ఉన్నారు.



ఆత్మకూరులో జాతీయజెండాకు వందనం సమర్పిస్తున్న ఆర్డీఓ పావని



కావలి: వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండాను ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



ఆత్మకూరులోని మేకపాటి కార్యాలయంలో..



ఆత్మకూరు డీఎస్పీ కార్యాలయంలో..



కావలిలో ఐకానిక్ టవర్ వద్ద జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర్యం



వింజమూరు పంచాయతీ కార్యాలయంలో..



జలదంకిలో జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న తహసీల్దార్



సంగం గురుకులంలో విద్యార్థినుల ప్రదర్శన

ఆత్మకూరు/ఆత్మకూరురూరల్: ఎందరో మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర్యమని ఆత్మకూరు ఆర్డీఓ భూమిరెడ్డి పావని పేర్కొన్నారు. ఆత్మకూరులోని ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్‌కార్యాలయం వద్ద ఆర్డీఓ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని అందజేశారు. సీఐ గంగాధర్, ఎస్సై జిలానీ, తదితరులు పాల్గొన్నారు.

- పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను నిర్వహించారు. పట్టణాధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ ఆదిశేషయ్య, రాష్ట్ర మున్సిపల్ విభాగ కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పులిమి రమేష్‌రెడ్డి, మున్సిపల్ విభాగ కన్వీనర్ చెరుకూరి కామాక్షయ్య నాయుడు పాల్గొన్నారు.
- సీనియర్, జూనియర్ సబ్‌కోర్టు ఆవరణలలో సీనియర్, జూనియర్ సివిల్ జడ్జిలు బీ గాయత్రి, ఎల్ జగదీష్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు.
- ఆత్మకూరు డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ కే వేణుగోపాల్, రవాణా శాఖ కార్యాలయంలో ఎంవీఐ ఎం రాములు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సి గంగాధర్, చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ అనంతలక్ష్మి, నీటిపారుదల శాఖ కార్యాలయంలో ఈఈ ఎం రవి, అటవీ శాఖ కార్యాలయంలో రేంజర్ శేఖర్, విద్యుత్‌శాఖ డివిజన్ కార్యాలయంలో డీఈ నాయక్, ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శేషారత్నం, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి జెండాను ఎగురవేశారు.

చేజర్ల(సోమశిల): చేజర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీఓ అమర్, సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సోమశిల: అనంతసాగరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సంపూర్ణమ్మ, ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జయవర్ధన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ సూర్యప్రకాష్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మర్రిపాడు: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

సంగం: స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఎస్సై రాజేష్, పోలీసు సిబ్బందితో కలిసి సీఐ వేమారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కంటాబత్తిన పద్మావతమ్మ, ఎంపీడీఓ షాలెట్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సోమ్లానాయక్, పీహెచ్‌సీలో వైద్యులు శ్రీనివాసుల రెడ్డి, అశోక్, విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏఈ మన్మథరావు, ఇరిగేషన్ ఆఫీసులో ఏఈ వినయ్‌కుమార్ మువ్వన్నెల జెండాకు వందనం సమర్పించారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంగం గురుకుల పాఠశాల విద్యార్థులు తమ ప్రదర్శనలతో అలరించారు.

అనుమసముద్రంపేట: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ జ్యోతి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సైదులు, రాజవోలు సొసైటీ కార్యాలయంలో చైర్మన్ నారసింహారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.

ఉదయగిరి: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి అంజయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామ్మోహన్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ అప్పాజీ, ప్రభుత్వ డిగ్రీ, వ్యవసాయ కళాశాలలో ప్రిన్సిపల్ నారాయణస్వామి, అసోసియేట్ డీన్ కృష్ణారెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఇంద్రసేనారెడ్డి జాతీయ జెండాకు గౌరవవందనం సమర్పించారు.

వింజమూరు (ఉదయగిరి): వింజమూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్‌కే హామీద్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఆంజనేయులు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సృజన జాతీయ జెండాను ఎగురవేశారు. జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి, ఎంపీపీ మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ గున్నం సుశీల, తదితరులు పాల్గొన్నారు.

కలిగిరి: తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ గిరీష్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మెట్టుకూరి శిరీష జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్సై ఉమాశంకర్, ఎంఈఓ సురేష్, పీఆర్ ఏఈ రవీంద్రనాథ్, ఏఓ జహీర్, తదితరులు పాల్గొన్నారు.

సీతారామపురం : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి, తహసీల్దార్ పీవీ కృష్ణారెడ్డి, ఎంఈఓ మస్తాన్‌వలి, ఎంపీడీఓ సాయిప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు సోమనబోయిన రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

దుత్తలూరు: మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీటీసీలు వెంకటేశ్వర్లు, ఎస్తేరమ్మ, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయాధికారి మదన్‌మోహన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కొండాపురం : మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బొడ్డు అనురాధ, ఇన్‌చార్జి ఎంపీడీఓ శేషసాయి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జే మాల్యాద్రి, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓలు రవి, ఆనందరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

జలదంకి: మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రమీల, పోలీస్‌స్టేషన్లో ఎస్సై లతీఫున్నీసా, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఓ శ్రీవాణి, వెలుగు కార్యాలయంలో ఏపీఎం నాగమణి, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ సునీల్, విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ నాగేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. బ్రాహ్మణక్రాక ఉన్నత పాఠశాలలో కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు.

అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

కావలి (జలదంకి) : దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగం చిరస్మరణీయమని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం, ముసునూరులోని ఆర్‌ఎస్సార్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని అందజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, పందిటి కామరాజు, కనమర్లపూడి వెంకటనారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, కుందుర్తి కామయ్య, జంపాని రాఘవులు, మండలి కృష్ణారావు, షేక్ నాయబ్‌రసూల్ తదితరులు పాల్గొన్నారు.

సమరయోధుల అడుగుజాడల్లో నడుద్దాం

ఎంతోమంది మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, వారిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడుచుకుందామని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని ఐకాన్ సెంటర్ వద్ద నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వారు పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని అందజేశారు. అనంతరం పట్టణంలో వంద అడుగుల జాతీయ జెండాతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్థానిక బీపీఎస్ సెంటర్ వద్ద నగర వనం కేయూ రోడ్డు నుంచి భాష్యం స్కూల్ వరకు రూ.17కోట్లతో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే కావలి పట్టణం, మండలంలోని ప్రభుత్వ పాఠశా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కావలి ఆర్డీఓ వంశీకృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అల్లూరు: మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ శశిరేఖ, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై శ్రీనివాస రెడ్డి, నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ ఉమామహేశ్వరరావు, విక్రమ్ స్కూల్‌లో కరస్పాండెంట్ వంశీకృష్ణ, శ్రీచైతన్య స్కూల్‌లో కరస్పాండెంట్ శివ కుమార్ జాతీయ జెండాలను ఎగరవేశారు.

దగదర్తి: మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పీ కృష్ణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై జంపానీ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.



సంగంలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ



చేజర్లలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ



సోమశిల: జెండాను ఎగురవేస్తున్న అనంతసాగరం ఎంపీపీ



కలిగిరిలో తహసీల్దార్ కార్యాలయంలో..



వింజమూరు తహసీల్దార్ కార్యాలయంలో..



అల్లూరు: జెండాకు వందన చేస్తున్న ఎస్సై శ్రీనివాసరెడ్డి



దుత్తలూరు తహసీల్దార్ కార్యాలయంలో..



ఏఎస్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో..



ఉదయగిరి తహసీల్దార్ కార్యాలయంలో..



జలదంకి : బ్రాహ్మణక్రాక ఉన్నత పాఠశాలలో..



ఆత్మకూరులోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో..

భక్తిశ్రద్ధలతో లక్షకుంకుమార్చన



పెన్నా నదిలో పసుపు, కుంకుమను నిమజ్జనం చేస్తున్న భక్తులు

సంగం: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని స్థానిక కామాక్షీదేవి సమేత సంగమేశ్వరస్వామి ఆలయంలో వేదపండితులు కనుమళ్లపూడి సత్యనారాయణశర్మ ఆధ్వర్యంలో సామూహిక లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు పెద్దఎత్తున పాల్గొని లక్ష కుంకుమార్చన పూజలు ఆచరించారు. అనంతరం భక్తులు ఊరేగింపుగా పసుపుకుంకుమను తీసుకెళ్లి పెన్నానదిలో నిమజ్జనం చేశారు.

సింగనపల్లిలో ఇరువర్గాల ఘర్షణ

–ఆరుగురికి గాయాలు

మర్రిపాడు: మండలంలోని సింగనపల్లిలో పొలం వివాదం నేపథ్యంలో శుక్రవారం ఇరువర్గాల మధ్యన చోటు చేసుకున్న ఘర్షణలో ఆరుగురు గాయపడ్డారు. వివరాలు.. సింగనపల్లికి చెందిన వైఎస్‌ఎంపీపీ కుంటా సుశీలమ్మ, కుంటా వెంకటసుబ్బయ్య బంధువులు. వీరి కుటుంబాలకు సర్వేనంబర్లు 93, 99, 100లోని భూమి విషయంలో గత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. తహసీల్దార్, పోలీస్‌స్టేషన్‌లలో సైతం కేసులు కూడా నమోదై ఉన్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం గతంలో సుశీలమ్మకు ప్రభుత్వం సర్వే నంబర్ 93లో ఇచ్చిన భూమిపోగా మిగిలి ఉన్న భూమిని వెంకటసుబ్బయ్య వర్గీయులు దున్నేందుకు వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న కుంటా సుశీలమ్మ, వారి బంధువులు అడ్డుకున్నారు. దీంతో రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఇరువర్గాలు కర్రలతో పరస్పరం దాడులు చేసుకోవడంతో కుంటా వెంకటేశ్వర్లు, చిన్నయ్య, సుశీలమ్మ, కలువాయి హరి, రామకృష్ణ, కుంటా సుబ్బరాయుడు, కుంటా సాలమ్మ గాయపడ్డారు. గాయపడిన వారిని 108 వాహనంలో ఉదయగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ



సోమశిల : అనంతసాగరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంబేడ్కర్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. విగ్రహ దాత, జెడ్పీటీసీ సభ్యుడు రాపూరు వెంకటసుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బిజివేముల పిచ్చిరెడ్డి, ఎంపీపీ సంపూర్ణమ్మ, పీఎస్పీ విజయ్‌కుమార్, జేవీవీ నాయకుడు వేము పెంచలయ్య, ఎంపీటీసీ కాలువ నరసింహులు, ఆల్ ఇండియా పోస్టల్ యూనియన్ నాయకుడు కష్ణమూర్తి, వైఎస్‌ఎంపీపీ శ్రీనివాసులు, సర్పంచ్ శోభ, అంకిరెడ్డి, బొమ్మవరం సర్పంచ్ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

మేకల అపహరణకు యత్నం

ముగ్గురు దొంగల పట్టుకున్న గ్రామస్తులు

ఉదయగిరి: మండలంలోని కురపల్లిలో శుక్రవారం వేకువన మేకల అపహరణకు యత్నించిన ముగ్గురు దొంగలను గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. వివరాలు..గ్రామానికి చెందిన గోర్తుల వినోద్‌కుమార్ మేకల దొడ్డి వద్దకు వైఎస్సార్ జిల్లా పోరుమామిళ్లకు చెందిన ముగ్గురు వ్యక్తులు ఆటోలో వచ్చారు. మేకలను అపహరించేందుకు యత్నించారు. ఈ క్రమంలో కుక్కలు అరవడంతో గ్రామస్తులు మేల్కొని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఎస్సై కే ఇంద్రసేనారెడ్డి తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని దొంగలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. గతంలో తనకు చెందిన రెండు మేకలు అపహరణకు గురయ్యాయని, వీరే అపహరించి ఉండొచ్చని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

వంద ఎల్‌ఈడీ దీపాల వితరణ

సీతారాంపురం : అయ్యవారిపల్లి పంచాయతీకి వడ్లవారిపల్లి గ్రామానికి చెందిన సురేష్ వంద ఎల్‌ఈడీ దీపాలను వితరణ చేశారు. పూణేలో ఉంటున్న ఆయన పంచాయతీ పరిధిలో వీధిదీపాలు వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తన సన్నిహితుల ద్వారా తెలుసుకుని తనవంతు బాధ్యతగా వీధిదీపాలను అందజేశారు. దీంతో స్థానికులు సురేష్‌ను అభినందించారు.

స్త్రీశక్తి పథకం ప్రారంభం

ఉదయగిరిరూరల్/ఆత్మకూరురూరల్: రాష్ట్ర ప్రభుత్వం స్త్రీశక్తి పథకం కింద ప్రజారవాణాశాఖ బస్సుల్లో కల్పిస్తున్న ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని నెల్లూరు ప్రజారవాణా సంస్థ డిప్యూటీ సీటీఎం రమేష్ కోరారు. ఉదయగిరి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో స్త్రీశక్తి పథకాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహిళలు ఐదు రకాల బస్ సర్వీసుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లే, నాన్‌స్టాప్, సూపర్ డీలక్స్, ఘాట్‌రోడ్డు సర్వీసుల్లో ఉచిత బస్సు ప్రయాణం వర్తించదన్నారు. అలాగే ఆత్మకూరులోని ఎంజీఆర్ బస్టాండ్‌లో స్త్రీశక్తి పథకాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ జీ రమణమ్మ ప్రారంభించారు. ఆర్టీసీ అధికారులు, కూటమి నాయకులతో కలిసి జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఆత్మకూరు డీఎం శివకేశ్ యాదవ్, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఆత్మకూరు:మున్సిపల్ పరిధిలోని 13వ వార్డుకు చెందిన గొట్ల నారాయణమ్మ, 14వ వార్డుకు చెందిన షేక్ ఖాదర్‌బాషా, 15వ వార్డుకు చెందిన వై అంకమ్మ, 21వ వార్డుకు చెందిన యాకసిరి సుబ్బరాయుడు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు కంచి పరమేశ్వరరెడ్డి శుక్రవారం రూ.10వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆత్మకూరు: వైఎస్సార్ జిల్లాలో జరిగిన జెడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని ఆత్మకూరు వైఎస్సార్‌సీపీ నాయకులు మండిపడ్డారు. పట్టణంలోని మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పులివెందులలో పోలీసుల సహకారంతో టీడీపీ నాయకులు రెచ్చిపోయి ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్నారు. వైఎస్సార్‌సీపీ పోలింగ్ ఏజెంట్లను అడ్డుకుని యథేచ్ఛగా రిగ్గింగ్‌కు పాల్పడ్డారని ఆరోపించారు. సాక్షాత్తు ప్రభుత్వం విడుదల చేసిన వీడియోలు,ఫొటోల్లోనే జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, కమలాపురం, తదితర ప్రాంతాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఓట్లు వేస్తూ పట్టుబడ్డారని తెలిపారు. ఈ ఆధారాలను వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లినా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయని గొప్పలు చెప్పుకుంటున్న టీడీపీ నాయకులకు కలెక్టర్ పోలింగ్‌బూత్‌ను పరిశీలన చేస్తున్న ఫొటోలోనే దొంగ ఓటర్లు ఉన్న విషయం కనిపించలేదా అని ప్రశ్నించారు. ఇలా అక్రమ ఓట్లతో గెలిచి విజయం సాధించామనుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికలను రద్దు చేసి కేంద్ర బలగాల ఆధ్వర్యంలో తిరిగి ఎన్నికలు జరిపించాలని డిమాండ్ చేశారు. పార్టీ పట్టణాధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, రాష్ట్ర మున్సిపల్ విభాగ కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీసెల్ కార్యవర్గ సభ్యులు కొండా వెంకటేశ్వర్లు, రమేష్‌రెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, బీ లక్ష్మీరెడ్డి, జనార్దన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, గిరి నాయుడు, కల్పనారెడ్డి, జమ్రు, బాలచెన్నయ్య, కొప్పోలు వెంకటేశ్వర్లు, ఎన్ ప్రతాప్, శ్రీను, సురేష్‌యాదవ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

మినరల్ వాటర్‌ప్లాంట్ ప్రారంభం

జలదంకి: బ్రాహ్మణక్రాక పంచాయతీ హనుమకొండపాళెంలో వంటేరు వరదారెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్‌ప్లాంట్‌ను కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. సర్పంచ్ ఇండ్ల సుధాకర్, ఉపసర్పంచ్ దగుమాటి మల్యాద్రిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశిష్ట సేవలకు పట్టం

నెల్లూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విధి నిర్వహణలో విశిష్ట సేవలందించిన అధికారులకు మంత్రి నారాయణ, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్ పురస్కారాలను అందజేసి అభినందించారు. –సాక్షి, నెట్‌వర్క్



మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న అల్లూరు తహసీల్దార్ లక్ష్మీనారాయణ



మర్రిపాడు తహశీల్దార్ అనిల్‌కుమార్



ఉదయగిరి ఎస్‌ఐ శ్రీను



నరసింహారావు



డాక్టర్ శేషారత్నం



పీఎస్ నాగరాజు



విద్యుత్‌శాఖ ఎస్‌ఈ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఏఈ రఘు



విద్యుత్ లైన్‌మెన్ రవితేజ



జలదంకి ఏఎస్సై హరిబాబు



జలదంకి ఎస్సై లతీఫున్నీసా

ఉత్తమరైతు పురస్కారం



మర్రిపాడు: మండలంలోని కంపసముద్రానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు గోపవరపు కాంతారెడ్డి ఉత్తమ రైతు పురస్కారాన్ని అందుకున్నారు. నెల్లూరులోని జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సేంద్రియ పద్ధతిలో చిరుధాన్యాలను పండిస్తున్న కాంతారెడ్డికి ఉత్తమ రైతు పురస్కారాన్ని ప్రదానం చేసి జడ్జిలు సత్కరించారు.